ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 30.03.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నీటి సంరక్షణ ప్రచారానికి ప్రజలు సిద్ధం కావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.
2. వేసవి సెలవుల్లో పిల్లలు తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవాలని ప్రధానమంత్రి ఈ రోజు ఆకాశవాణి మన్ కీ బాత్ ప్రసంగంలో సూచించారు.
3. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మధ్యాహ్నం హుజుర్ నగర్ లో ప్రారంభిస్తారు.
4. విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఈ రోజు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు.

............................................................

**మన్ కీ బాత్**

జలవనరుల సంరక్షణలో సమాజ భాగస్వామ్యం తప్పనిసరి అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ రోజు ఆకాశవాణి మన్ కీ బాత్ కార్యక్రమం 120 వ సంచికలో మాట్లాడుతూ, వేసవి రాకతో ప్రతి నగరం, గ్రామంలో నీటిని ఆదా చేయడానికి సన్నాహాలు ప్రారంభమవుతాయని, ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా 'catch the rain' ప్రచారానికి సిద్ధం కావాలని ప్రధానమంత్రి కోరారు.

**BYTE -1**

పరీక్షలు ముగిసి వేసవి సెలవులు మొదలవుతున్న సమయంలో పిల్లలు తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవడంపై దృష్టిపెట్టాలని ప్రధానమంత్రి పిలుపు ఇచ్చారు. ఏదైనా సంస్థ, పాఠశాల, సామాజిక సంస్థ లేదా సైన్స్ సెంటర్ వంటివి వేసవి

కార్యకలాపాలను నిర్వహిస్తుంటే, దాన్ని #MyHolidays పేరుతో షేర్ చేయాలని, ఇందువల్ల దేశవ్యాప్తంగా పిల్లలు, వారి తల్లిదండ్రులు వీటి గురించి సమాచారాన్ని సులభంగా పొందగలుగుతారని అన్నారు.

**BYTE -2**

పాత వస్త్రాలు అంటే వస్త్ర వ్యర్థాలు ఇప్పుడు యావత్ ప్రపంచానికి ఆందోళన కలిగిస్తున్నాయని, ప్రపంచంలో అత్యధిక వస్త్ర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే దేశాలలో భారత్ మూడో స్థానంలో ఉందని ప్రధానమంత్రి అన్నారు. అయితే పాత బట్టలు, బూట్లను రీసైకిల్ చేసి అలంకార వస్తువులు, హ్యాండ్‌బ్యాగులు, స్టేషనరీ, బొమ్మలు వంటి వాటిని తయారు చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.

**BYTE -3**

అంతర్జాతీయ యోగా దినోత్సవానికి 100 రోజుల కంటే తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉందని,ఇప్పటివరకు జీవితంలో యోగాను భాగం చేసుకోనివారు కూడా వెంటనే మొదలు పెట్టాలని ప్రధానమంత్రి కోరారు.

**BYTE -4**

ఈరోజు ఉగాది పండగ జరుపుకుంటున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు, నూతన సంవత్సరాది జరుపుకుంటున్న ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు. రేపు ఈద్ సందర్భంగా కూడా శుభాకాంక్షలు తెలిపారు..

**(NSD)**

**MKB –MAHUA**

ఇప్ప పూలతో తాము చేస్తున్న వంటకాల గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమ మన్ కీ బాత్ లో ప్రస్తావించడం పట్ల కుమ్రా భగూభాయ్ సంతోషం వ్యక్తం చేశారు. ఆదివాసీ మహిళా సహకార సంఘం ద్వారా తాము ఇప్ప పూలతో లడ్డు సహా అనేక రకాల తినుబండారాలను తయారుచేస్తున్నామని ఆమె ఆకాశవాణికి చెప్పారు.

**------------- BYTE ---------------**

**(MSL)**

**MKB-REACTION**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం పై పలువురి స్పందన

**BYTES**

**అనౌన్స్మెంట్**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పునప్రసారమవుతుంది

**బండి సంజయ్**

హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని గెలిపించడానికి కాంగ్రెస్, బి ఆర్ యస్ పార్టీలు తమ అభ్యర్థులను పోటీకి పెట్టడం లేదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ రోజు కరీంనగర్ లో మాట్లాడుతూ.... ఎంఐఎం పై పోటీపడే సత్తా కాంగ్రెస్, బి ఆర్ యస్ లకు లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి అవినీతి వైరస్ సోకిందని దీనికి బిజెపి టీకా ఇస్తుందని ఆయన చెప్పారు. సన్నబియ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసే ఖర్చు 10 రూపాయలు మాత్రమే అని మిగతాది కేంద్రమే ఇస్తోందని బండి సంజయ్ తెలిపారు. .........పిటిసి

**సన్నబియ్యం**

రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మధ్యాహ్నం సూర్యాపేట జిల్లా, హుజుర్ నగర్ లో ప్రారంభిస్తారు. రాష్ట్రంలో 2 కోట్ల 81 లక్షల మందికి ఇందువల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇందుకోసం అయ్యే 10 కోట్ల రూపాయలకు పైగా ఖర్చులో కేంద్రం 5 కోట్ల రూపాయలకు పైగా భరిస్తుంది. ..........డెస్క్

**ఉగాది**

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని ఈ రోజు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణాలు, కవి సమ్మేళనాలు, కవులు, కళాకారులకు సత్కారాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు అయ్యాయి. హైదరాబాద్ రవీంద్ర భారతిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ఉగాది వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామని చెప్పారు. మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టామని చెప్పారు. దేశంలోనే అత్యధికంగా వరి పండించిన రాష్ట్రంగా తెలంగాణ ఖ్యాతి గాంచిందని ముఖ్యమంత్రి అన్నారు.

------------- **బైట్** ----------------

ఈ సందర్భంగా పంచాంగ శ్రవణం, పండిత సత్కారం నిర్వహించారు. విశేష సేవలు అందించిన వారికి ఉగాది పురస్కారాలను అందజేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, పలువురు ప్రజా ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

**యాడ్ ఉగాది**

హైదరాబాద్ లోని BJP రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఉగాది వేడుకలలో కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు G కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కొత్త సంవత్సరంలో పార్టీని బలోపేతం చేయటానికి కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. పార్టీ రాష్ట్ర కమిటీ, జాతీయ కమిటీలు త్వరలోనే ఏర్పాటు అవుతాయని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యలయం - గాంధీ భవన్ లో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. PCC అద్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తమ పార్టీ పాలన అందిస్తోందని అన్నారు. **(MSL)**

**సియం – గవర్నర్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ రాజ్ భవన్ లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సమావేశమయ్యారు. గవర్నర్ కు ముఖ్యమంత్రి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. వచ్చేవారం మంత్రి వర్గ విస్తరణ జరగవచ్చుననే ఊహాగాహానాల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.

**డెస్క్**